www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 27, మార్చి 2025 పేజీలు: 04



# అమ్మ ఆస్పత్రిపై చర్యలేవి?




- 16 ఏళ్ల బాలికకు అబార్షన్ చేసినట్లు నిర్ధారించిన వైద్యాధికారులు
- కేసు నమోదు చేసినా.. సీజ్ చేయకపోవడంపై ఆంతర్యమేమిటి?
- గర్భ విచ్ఛిత్తి ఘటనపై స్థానికుల ఆగ్రహం

3




# మహిళలు రాజకీయాల్లో ప్రాముఖ్యత చూపాలి

- ప్రతి మహిళ అభివృద్ధి పనుల పై అవగాహన కలిగి ఉండాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి





పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 26:

మహిళలు రాజకీయాలలో ప్రాముఖ్యత చరవ చూపాలి ప్రతి మహిళ అభివృద్ధి పనులపై అవగాహన కలిగి ఉండాలని ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల మహిళ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళల పాత్ర రాజకీయాల్లో కీలకమైనది గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం అవసరమని, ప్రతి మహిళా అధ్యక్షురాలు తమ గ్రామంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పార్టీ కార్యాచరణలో మహిళల భాగస్వామ్యం. మహిళలూ నాయకత్వ పదవులు పొందాలని, పాసివ్‌గా మిగతా 2లో..

# ధాన్యం దళారులపాలు..

## ప్రభుత్వం కేటాయించిన ధాన్యం మిల్లుల్లో కరువు..





- ధాన్యం అమ్ముకున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు
- జిల్లా పౌరసరఫరాల మేనేజర్ జగన్మోహన్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు కేంద్రాల ద్వారా రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యం రైస్ మిల్లుల్లో మాయమవుతోంది. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలోని ఆయా రైస్ మిల్లుల సామర్థ్యం ఆధారంగా ధాన్యాన్ని కేటాయించారు. పౌరసరఫరాల శాఖ కేటాయించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మర ఆడించి ప్రభుత్వానికి బియ్యం అందించాల్సి ఉంది. కానీ జిల్లాలోని రైస్ మిల్లుల్లో ప్రభుత్వం కేటా యించిన ధాన్యాన్ని రైస్‌మిల్ యజమానులు అక్రమార్జనకు మిగతా 2లో..

# అమ్మ ఆసుపత్రిపై చర్యలేవి?




**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 26:**

తెలిసి తెలియనితనంతో.. నమ్మకస్తుల మోసంతో.. గర్భం దాల్చిన మైనర్ బాలికలకు అబార్షన్లు చేస్తూ ఆసుపత్రులు కాసులు మూటగట్టుకుంటున్నారు. తాజాగా తొర్రూరు మండల కేంద్రంలో ని అమ్మ ఆసుపత్రిలో పదహారేళ్ల బాలికకు అబార్షన్ చేసిన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. బాబాయి వరస అయ్యే వ్యక్తి మోసంతో నరసింహులపేట మండలానికి చెందిన ముక్కుపచలారని 16 ఏళ్ల బాలిక గర్భం దాల్చింది. లోలోన కుమిలిపోతూ ఆసుపత్రిలో చూపించుకుందామని తల్లితోపాటు తొర్రూర్‌లోని అమ్మ ఆసుపత్రికి వచ్చింది. కాసులకు కక్కుర్తి పడిన అమ్మ ఆసుపత్రి నిర్వాహకులు అబార్షన్ చేస్తామని బాలిక కుటుంబ సభ్యులను నమ్మించారు. అవాంచిత గర్భం ఉందని తెలిస్తే బాలిక భవిష్యత్తుకు ఇబ్బంది అవుతుందేమోనని భయంతో అబార్షన్ కు సరైనన్నారు. దీంతో డబ్బులు వస్తాయని ఆశతో అమ్మ ఆసుపత్రి నిర్వాహకులు నీచానికి పాల్పడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా బాలిక గర్భంలో ఉన్న పసికందును చిదిమేశారు. ఈ వ్యవహారం సిడబ్ల్యుసి, ఐసిడిఎస్, వైద్యాధికారులు, పోలీసులకు తెలియడంతో అమ్మ ఆసుపత్రికి చేరుకొని విచారణ చేపట్టారు. విచారణలో అబార్షన్ చేసిన విషయం నిజమేనని తేలడంతో గర్భం దాల్చేందుకు కారణమైన మరిపెడకు చెందిన వ్యక్తిపై, అబార్షన్కు సహకరించిన తల్లిపై, అబార్షన్కు కారణమైన అమ్మ ఆసుపత్రి వైద్యునిపై ఫోక్సో కేసు నమోదు చేశారు. ఇదంతా బాగానే ఉన్నా.. కేసులు నమోదయ్యాక సదరు వైద్యుడు పాలిట్రిక్స్‌కు తెర తీశాడు. స్థానికంగా తనకు ఉన్న పరిచయాలను ఆసరాగా చేసుకుని, కాసులు పడేస్తే అందరూ నిమ్మకుంటారనే ఉపాయంతో తన ఆసుపత్రి సీజ్ కాకుండా కాసుల వలవేసి కాపాడుకున్నాడు. ఈ వ్యవహారంలో వైద్యాధికారులు, ఇతర అధికారులు భాగస్వాములైనట్లు తెలిసింది. అమ్మ ఆసుపత్రిలో అబార్షన్ జరిగిన విషయం తేల్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిచ్చింది. ఘటన జరిగిన గత నాలుగు రోజులుగా ఆసుపత్రి కార్యకలాపాలు సజావుగానే సాగుతున్నాయి. దీంతో ఆసుపత్రి నిర్వాహకులు ఎంత లాబీయింగ్ చేశారో అందరికీ అర్థమైతుంది. గతంలోనూ తొర్రూరులోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో అబార్షన్ ఘటనలు, గర్భిణీలు మృతి చెందిన ఘటనలు చోటు చేసుకున్నప్పటికీ ఆసుపత్రి నిర్వహకులపై నామమాత్రపు కేసులు నమోదు చేసి తదనంతరం సెటిల్మెంట్ చేసుకొని ఆసుపత్రి నిర్వాహకులు బయటపడడం రివాజుగా మారింది. అదే తరహాలో అమ్మ ఆసుపత్రి నిర్వాహకులు క్షమించరాని నేరం చేసినప్పటికీ ఆ ఆసుపత్రిని సీజ్ చేయకుండా ఉండటం పలు అనుమానాలకు దారితీస్తుంది. జిల్లా వైద్యాధికారి మరో రెండు రోజుల్లో పదవీ విరమణ చేపట్టనున్న తరుణంలో అమ్మ ఆసుపత్రిపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానిక మండల వైద్యాధికారులు సైతం ఈ వ్యవహారంలో తలదూర్చకుండా ఉండటం చర్చనీయాంశం. అమ్మ ఆసుపత్రిలో గతంలోనూ పలు వివాదాస్పద ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రైవేటు ఆసుపత్రులపై కఠినంగా వ్యవహరించకపోతే అబార్షన్ ఘటనలు షరా మామూలుగా మారుతాయనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. అనుకోని పరిస్థితుల్లో బలి అయిన అమాయక బాలికలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉంది. ఇలాంటి ఆసుపత్రులపై కొరడా జరిపించాల్సిన అవసరం ఉంది అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# మహిళలు రాజకీయాల్లో ప్రాముఖ్యత చూపాలి





(మొదటి పేజీ తరువాయి..)

కాకుండా యాక్టివ్‌గా పార్టీలో భాగం కావాలని అన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా అధ్యక్షులు పక్కాగా సమాచారం కలిగి ఉండాలని, సమస్యలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వహించాలని చెప్పారు. ప్రతి బూత్‌లో పార్టీ బలపడేలా కార్యాచరణ రూపొందించాలని, మహిళల ద్వారా ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంపొందించాలని సూచించారు. పార్టీ తరఫున చేసే సేవా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, అది ప్రజలతో సంబంధాలను బలోపేతం చేస్తుందని తెలిపారు. పార్టీ కార్యకలాపాల్లో తనకు వచ్చిన అనుభవాలను షేర్ చేస్తూ, మహిళలు రాజకీయాల్లో ఎదుర్కొనే సవాళ్లు, అవగాహనలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల మహిళ అధ్యక్షురాలు మనెమ్మ, వివిధ గ్రామాల మహిళ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దళారులపాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఆశపడి మింగేశారు. జిల్లాలోని ఏ రైస్ మిల్ లో కూడా ప్రభుత్వం కేటాయించిన ధాన్యం లేకపోవడంతో యదేచ్ఛగా రైస్ మిల్ యజమానులు అవినీతికి పాల్పడ్డారని తేటతెల్లమవుతోంది. ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు అమ్ముకున్న వాటి స్థానంలో రేషన్ వినియోగదారుల నుండి దళారీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని కొనుగోలు చేసి కొత్త పాత (పాలిష్) చేసి ప్రభుత్వానికి అందజేస్తున్నారు. క్షేత్రస్థాయిలో రైస్ మిల్లర్ల రేషన్ దందాను గుర్తించిన పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్ దందాను ఇటీవల కట్టడి చేస్తున్నారు. దీంతో రైస్ మిల్లర్లు బియ్యాన్ని ఏ మార్చి ప్రభుత్వానికి అందించే అవకాశం లేకుండా పోవడంతో రైస్ మిల్లర్ల అవినీతి బాగోతం ధాన్యం నిలువ లేని ఉదంతాలు ఒక్కోటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఒక్కొక్క రైస్ మిల్లు కోట్లల్లో ప్రభుత్వానికి టోకరా వేసింది.



**ధాన్యం అమ్ముకున్న వారిపై క్రిమినల్ కేసులు పెడుతున్నాం..**

పెబ్బేరు, చిన్నంబావి, శ్రీరంగాపూర్, పానగల్ మండలాల్లోని పలు మిల్లుల్లో గత నాలుగైదు రోజులుగా తనిఖీలు చేసి ధాన్యం లేని మిల్లులను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జగన్మోహన్ తెలిపారు. పెబ్బేరు మండలంలోని అన్నపూర్ణ ట్రేడర్స్ మిల్లుకు 2022-23లో వానాకాలంలో87,928 సీఎంఆర్ ధాన్యం బస్తాలు కేటాయించారు. వాటిలో 68,828 బస్తాలు మాయమయ్యాయి. ఈ ధాన్యం విలువ 9 కోట్ల 21 లక్ష 1061 ఉంది. ఇదే మిల్లుకు 2022 యాసంగిలో 10825 బస్తాలు కేటాయించగా వీటిలో ఒక్క ధాన్యం బస్తా కూడా లేకపోవడం హాస్యాస్పదంగా ఉంది. విలువ 1 కోటి39 లక్షల 6625 ఉంది. అద్వైత మిల్లుకు 2022-23 యాసంగిలో 30,374 బస్తాలు కేటాయించగా వాటిలో కొంత ధాన్యాన్ని మర ఆడించి ప్రభుత్వానికి అప్పగించారు. వాటిలో మిగతా 25777 బస్తాలు మాయం కాగా వాటి విలువ 3 కోట్ల 37 లక్షల 38443 ఉంటుందని అధికారులు వెల్లడించారు. కేవలం మూడు మిల్లుల తనిఖీల్లోనే సుమారు 26 కోట్ల విలువ గల ధాన్యం మాయం కావడంతో అధికారులు నివ్వెర పోతున్నారు. ఇకనుంచి జిల్లాలో పిడిఎస్ రీసైక్లింగ్ చేసే మిల్లు యజమానులపై ప్రత్యేక దృష్టి నిలిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ధాన్యం అమ్ముకున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని సివిల్ సప్లై డిఎం జగన్ మోహన్ హెచ్చరించారు.

# ఇద్దరి ప్రాణం తీసిన స్పోర్ట్స్ బైక్..

**బేగంపేట్/బన్సీలాల్‌పేట మార్చి 26:** సికింద్రాబాద్ మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మహంకాళి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బన్సీలాల్ పేట కు చెందిన ప్రణయ్(19) అక్షయ్ (21) జీహెచ్ఎంసీ పెస్ట్ కంట్రోల్ విభాగంలో పనిచేస్తున్నారు. ఇద్దరూ కలిసి స్పోరట్స్ బైక్ పై ఉదయం 5 గంటల ప్రాంతంలో మహంకాళి పీఎస్ పరిధిలోని సరోజినీ దేవీ రోడ్ లో, మినర్వా గ్రాండ్ హొటల్ చౌరస్తా వద్ద బైక్ పై అతివేగంగా వెళుతూ ఓ కారును ఢీకొట్టారు. ఈ ఘటనలో సీసీ నగర్ కు చెందిన ప్రణయ్ అక్కడికక్కడే చనిపోగా, అక్షిత్ .. దవాఖానకు తీసుకెళుతుండగా మరణించాడు. దీంతో ఆ రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొన్నది.





# లారీ దూసుకొచ్చి.. కానిస్టేబుల్ దంపతులు

**రామంతపూర్, మార్చి 26 :** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం తిమ్మాపూర్ హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రామంతాపూర్ నెహ్రూ నగర్ నివాసితులైన కానిస్టేబుల్ పాండు (కానిస్టేబుల్), సక్కు భాయ్ (రెవిన్యూ ఉద్యోగి ) దంపతులు మరణించారు.ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ అదుపుతప్పి లారీని ఢీకొట్టడంతో లారీ స్కూటీ పైకి దూసుకెళ్లింది. దీంతో స్కూటీ మీద ప్రయాణిస్తున్న దంపతులలో భార్య సక్కుబాయి (36) అక్కడికక్కడే మృతి చెందగా భర్త పాండు తీవ్ర గాయాల పాలై ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో కన్ను ముశాడు.కాగా వారి స్వగ్రామమైన కొందూరులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.





# బైండోవర్ ఉల్లంఘించిన ఇరువురికి జైలు శిక్ష

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 26

గుడుంబా రవాణా తయారీ కేసులో పట్టుబడి బైండోవర్ ఉల్లంఘించిన ఇరువురిని ఖమ్మం జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ ఇన్చార్జ్ రాజేశుని ప్రవీణ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.... మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గుంటుక యాకయ్య, నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లికి చెందిన పెరుమాండ్ల సత్యమ్మ లు గతంలో గుడుంబా తయారీ విక్రయాలు జరుపుతూ పట్టుబడగా వారిని ఎక్సైజ్ అధికారులు స్థానిక తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేశారు. బైండోవర్ ఉల్లంఘించి అదే తరహాలో సారావిక్రయాలు జరుగుతుండడంతో ఎక్సైజ్ అధికారులు బ్రీచ్ కేసులు నమోదు చేశారు. స్థానిక కోర్టులో హాజరు పరచగా వారికి జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు. నిందితులను ఎక్సైజ్ ఎస్సై రవళి రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం జైలుకు తరలించారు.





# మహబూబాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ప్రశంసలు

## ప్లాస్కులను పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 26





ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ప్లాస్కులను పంపిణీ చేసి, వారి అంకితభావాన్ని ప్రశంసించారు.ప్రత్యేకముగా శాలువాతో సన్మానించారు. అండర్ బ్రిడ్జి మూసివేయబడిన సమయంలో రైల్వే గేట్ సమీపంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలందించిన పోలీసు సిబ్బంది అద్భుతమైన విధి నిర్వహణను ప్రదర్శించారు. వారి సేవలను గుర్తించి, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారు. వారి సేవలు అభినందనీయమైనవి" ఈ ఎండాకాలం లో సూర్యుడి తాపాన్ని ఎదురుకుంటూ విధులు నిర్వహించడం చాలా కష్టం అని అన్నారు. నీరు ఎక్కువగా తాగుతూ వీలైనంత వరకు నీడలో ఉంటూ సందర్భానికి తగ్గట్టు విధులు నిర్వహించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, ఎస్.బి సీఐ చంద్రమౌళి,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు అనిల్, నాగేశ్వర్రావు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫ్యాన్ బహూకరణ

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 26

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 కు నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ ఫ్యాన్ ను బహుకరించి అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సమాజాభివృద్ధికి విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్లను అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా కొనసాగించాలని అభిప్రాయపడుతూ అందుకు సహకరిస్తున్న ప్రిన్సిపాల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, తన వంతు సహాయంగా ఒక ఫ్యాన్ ని డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సుజాత, వాల్య నాయక్, నగేష్ బాబు రాజేష్, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 26:



రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు. ఈ సంఘటన తొర్రూరు-వలిగొండ ప్రధాన రహదారిపై పెద్దవంగర మండలం చిన్నవంగర స్టేజీ వద్ద బుధవారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని బావోజీతండాకు చెందిన బానోతు పంతులు (70) భార్యతో కలిసి మేకలు కాసుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇంట్లో వంట సరకులు లేక పోవడంతో చిన్నవంగర స్టేజీ వద్ద ఉన్న ఓ కిరాణం షాపుకు వెళ్లి తిరుగి వస్తూ రోడ్డు దాటుతున్న క్రమంలో తొర్రూరు నుంచి తిరుమలగిరి వైపు వెళ్తున్న గుర్తు తెలియని ద్విచక్ర వాహనం అతన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పంతులుకు తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు 108 సమాచారం అందజేయగా వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య బాజు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తెలకు వివాహం అయ్యింది. ఘటనపై స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ వివరణ కోరగా ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# సబ్సిడీపై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 26:

మహిళా రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ వ్యవసాయ పనిముట్లు అందజేస్తుందని వ్యవసాయ అధికారి స్వామి నాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. 5 బ్యాటరీ స్ప్రేయర్లు, 5 పవర్ స్ప్రేయర్లు 3 రోట వేటర్లు, 1 విత్తనం వేయు యంత్రం, 4 కల్టివేటర్లు మొత్తం 18 పరికరాలు మండలానికి మంజూరు కాగా పని ముట్లు అందించేందుకు దరఖాస్తులు తీసుకుంటు న్నట్లు తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో మహిళా రైతులకు 50 శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు అందించేందుకు మార్గదర్శకాలు జారీ



చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి నేడు తుదిదగవు కాగా ఆసక్తి ఉన్న మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# తూకంలో తేడా వస్తే సహించం



పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 26:

ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, తూకంలో తేడా వస్తే సహించబోమని తూనికలు, కొలతలు శాఖ జిల్లా అధికారి విజయ్కుమార్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పలు గ్రామాలకు చెందిన రేషన్ డీలర్ల వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాంటాలను పరిశీలించారు. అనంతరం తూనికలు, కొలతలు శాఖ నుంచి టెక్నీషియన్ కాంతి కుమార్తో ప్రామాణిక ముద్రలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యాపారులు వినియోగించుకొనే తూనికలు, కొలతల యంత్రాలపై తప్పని సరిగా ముద్రలు వేయించుకోవాలని తెలిపారు. సీలు లేని కాంటాలు వినియోగిస్తే తగు చర్యలు ఉంటాయన్నారు. రేషన్ డీలర్లు తూకాల్లో మోసాలకు పాల్పడవద్దని, లబ్ధిదారులతో నిర్లక్ష్యంగా వ్యవరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాడిశెట్టి రమేష్, ముత్యం అంజనేయులు, వెంకన్న, రమేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ..

పాలకుర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 26



బుధవారం పాలకుర్తి పట్టణంలోని వైద్యాధికారి డాక్టర్ కె మల్లికార్జున రావు ప్రాథమిక ఉన్నత ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు అందించాలని,ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలని,తల్లి శిశువు మరణాలను తగ్గించాలని,కుక్క కాటు,పాము కాటు,తేలు కాటుకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,వేసవిలో ఎండ దెబ్బకు గురి కాకుండా ప్రతి సెంటర్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అలాగే మందులు అందుబాటులో ఉండాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు .ఈ కార్యక్రమంలో పీహెచ్ సి ఇన్చార్జి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, తదితరులున్నారు